


'టెన్త్'లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

టెన్త్ విద్యార్థులు రానున్న పబ్లిక్ పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. కామనగరువు జెడ్‌పి ఉన్నత పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల్లో టెన్త్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. . అనంతరం హెచ్ఎం మాట్లాడి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


టెన్త్ విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

బెట్టింగ్ జోరు.. యువత బేజారు

- వ్యసనంగా మారిన క్రికెట్ బెట్టింగ్
- ఈజీ మనీ కోసం యువకుల ఆరాటం
- ప్రతి రోజూ రూ.కోట్లలో బెట్టింగ్
- పందెం కోసం బైక్, బంగారం తాకట్టు



ప్రజాశక్తి-రాజోలు

క్రికెట్ క్రీడ అంటేనే చిన్నారుల నుంచి యువకుల్లో ఏదో తెలియని జోష్ వస్తోంది. గతంలో క్రికెట్ చూస్తూ ఆటగాళ్లను అనుకరిస్తూ మైదానంలో క్రికెట్ ఆడే యువత ఇప్పుడు కొత్త పంతను ఎంచుకుంటుంది. మైదానంలో ఆడాల్సిన క్రికెట్‌కు ఫుల్‌స్టాప్ పెట్టేసి అరచేతిలో ఉన్న సెల్‌ఫోన్‌లో లేదంటే టీవీల ముందు చేరి బెట్టింగ్ అనే మహమ్మారిని తమ జీవితాల్లోకి ఆహ్వానించి అటు ఆరోగ్యపరంగా, ఆర్థిక పరంగానే కాకుండా తల్లిదండ్రులను సైతం క్షోభకు గురి చేస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచ కప్ క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. నవంబరు 19 వరకు నిరాటంకంగా మ్యాచ్‌లు జరుగుతాయి. ఈసారి ఆతిథ్య దేశం కూడా భారత్ కావడంతో బెట్టింగ్ మరింత జోరుగా సాగే అవకాశాలున్నాయి. ప్రస్తుతం బెట్టింగ్‌కు అవకాశం ఇవ్వబోమని పోలీసులు చెబుతున్నారు. ఎటువంటి ఆట జరిగినా బంతి బంతికీ బెట్టింగ్‌కు పాల్పడేవారు ఉండగా ప్రపంచ కప్ అంటే బుకీలు, పంటర్ల సందడి చెప్పనవసరం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. సాంకేతికతను వినియోగించి బెట్టింగ్ ముఠాలు రూ.కోట్లు ఆర్జిస్తున్నాయి. ఆటను వీక్షించడం కంటే బెట్టింగ్‌లకు పాల్పడి నష్టాలతో కొందరు ప్రాణాలు తీసుకుంటున్నారు.

ఈజీగా మనీ సంపాదనే ధ్యేయంగా బెట్టింగ్‌వైపు అడుగులేస్తు జేబులను గుల్ల చేసుకుంటున్నారు. గతంలో ముఖ్యమైన పట్టణాల్లోనే పరిమితమైన ఈ వికత క్రీడ ఇప్పుడు పల్లెలకు కూడా పాకుతోంది. మ్యాచ్ జరిగే సమయంలో యువత చేతిలో డబ్బులు లేకపోతే తల్లిదండ్రులు ప్రేమతో ఇచ్చిన ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్ లేదా బంగారు గొలుసులను తాకట్టు పెట్టి, బెట్టింగ్ చేస్తున్నారు. తాను కట్టిన జట్టు, ప్లేయర్‌లో గెలవాలనే ఆకాంక్షతో చదువులను సైతం పక్కన పెట్టి టీవీలకు లేదంటే సెల్‌ఫోన్‌లకు అతుక్కుపోతున్నారు. తీరా ఆ ప్లేయర్ గెలవకపోతే ఒత్తిడికి గురి అయి మద్యం తాగుతూ వికత చేష్టలు చేస్తున్నారు. అప్పుచేసి బెట్టింగ్‌లు పెట్టి ఒక వేళ డబ్బులు పోగొట్టుకుంటే వాటిని ఎలా తీర్చాలో తెలియక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు గతంలో ఉన్నాయి. కాగా ఈ వ్యవహారమంతా ఆన్‌లైన్‌లో సాగుతుండడంతో విషయం బయటకు పొక్కడం లేదు. ముఖ్యంగా ఈ వ్యవహారాన్ని అడ్డుకుందామని పోలీసులు యత్నించినా, చిన్న సాక్ష్యం కూడా దొరకడం లేదని చెప్పవచ్చు. ఏ పది మంది యువకులు కలిసినా క్రికెట్ బెట్టింగ్ కు సంబంధించిన విషయాలు మాట్లాడుకోవడమే తప్ప వేరే విషయాలను చర్చించకపోవడం గమనార్హం.

రేటింగ్సే బెట్టింగ్‌కు ఆధారం

మ్యాచ్‌లో పాల్గొంటున్న జట్లకు రేటింగ్స్‌ను, బలాబలాలను బుకీలు ఇస్తున్నారు. బలంగా ఉన్న జట్టుకు తక్కువ రేటింగ్, బలహీన జట్టుకు ఎక్కువ రేటింగ్‌ను ఇస్తూ యువత జీవితాలతో బుకీలు ఆటలు ఆడుకుంటున్నారు. గత రెండు సంవత్సరాల వరకు కేవలం పట్టణ ప్రాంతాల్లోనే ఉండే ఈ బెట్టింగ్ ఇప్పుడు పల్లెలకు పాకింది. బెట్టింగ్‌లో కోల్పోయిన వస్తువులను వెనక్కి తీసుకురాలేక, ఇంట్లో నిజాన్ని చెప్పలేక నరకయాతన అనుభవిస్తున్నారు.

వ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే..

డిజిటల్ సేవలను మంచి పనులకు ఉపయోగించుకోవల్సింది పోయి చెడు మార్గానికి వినియోగించుకోవడంతోనే యువత మొగ్గు చూపుతోంది. మ్యాచ్‌కు సంబంధించిన ప్రతి వ్యవహారం అంతా వాట్సాప్, ఫైక్, మెసెంజర్ల రూపంలో ఆన్‌లైన్‌లోనే సాగుతోంది. మ్యాచ్ ప్రారంభమైన 20 నిమిషాల ముందే ఆయా జట్ల బలాబలాలపై రేటింగ్స్‌పై కాసేందుకు బుకీలకు సంబంధించిన ఏజెంట్లు యువతకు విషయాన్ని చేరవేస్తున్నారు. దీంతో యువత చిల్లిగవ్వ లేకపోయినా అప్పుగానో, వస్తువులు తాకట్టు పెట్టో డబ్బును బెట్టింగ్‌లో పెడుతున్నారు. పందెంలో గెలిచినా ఓడినా సరే డబ్బు కూడా ఆన్‌లైన్‌లోనే బదిలీ అవుతోంది. ముఖ్యంగా ఆన్‌లైన్ సర్వీస్‌లు అయిన గూగుల్‌పే, పేటీఎం, ఫోన్‌పే యాప్‌ల నుంచి నగదును ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. క్యాష్‌లైస్‌గా ఈ వ్యవహారం జరుగుతుండడంతో ఎక్కడ ఏ చిన్న అనుమానం రాకుండా గుట్టుగా వ్యవహారం కొనసాగుతోంది. కాగా పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేస్తే ఇలాంటి బుకీల ఆటలు కట్టించడం పోలీసులకు కష్టమేమీ కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వ భవన నిర్మాణాలపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కొత్తపేట నియోజకవర్గం, పి.గన్న వరం నియోజకవర్గాల్లో ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలకు సంబంధించి మండలాలు వారీగా మూడు కేటగిరీలు భవనాల నిర్మాణాల పురోగతిని ఎంపిడిఒలు, పంచాయతీరాజ్ ఇంజినీర్లు, ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ వార్డు సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాల భవనాలు, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలలో ముందంజలో ఉన్న ఆత్రేయపురం, ఆలమూరు మండ లాలకు చెందిన ఎంపిడిఒలు, పంచాయతీరాజ్ ఇంజినీర్లను శుక్లా అభినందిం చారు. మిగిలిన మండలాలకు చెందిన అధికారులు పనితీరు మెరుగుపరుచుకుని కాంటాక్ట్ ఏజెన్సీల సమన్వయంతో స్టేజ్ కన్వర్షన్ ద్వారా ఆశించిన పురో గతిని సాధిస్తూ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు నిర్మాణం కూడా పూర్తి చేసి అమూల్ ద్వారా పాల సేకరణ కొరకు అందుబాటులో తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజినీర్ కె.చంటిబాబు, కార్యనిర్వాహక ఇంజినీర్ రాజకుమార్, ఎంపిడిఒలు ఎన్.బుజ్జి, జాన్ లింకన్, జె.వెంకటేశ్వరరావు, సత్యనారాయణమూర్తి, మహేశ్వరరావు, పంచాయతీరాజ్ డిఇలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మత్స్యకారులకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం అండంగా ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. ఎస్.యానాం మత్స్యకారులు ఆ గ్రామ సముద్రపు పర్ర లో చేపల వేట ద్వారా జీవనం సాగిస్తుండగా గత వేసవిలో చేపలు చనిపోయి నీటిపై తేలిపోయాయి. దీంతో మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయారు. ఈ నేపథ్యంలో మంత్రి విశ్వరూప్ గ్రామంలోని చమురు క్షేత్ర యాజమాన్యం వేదాంత కెయిర్న్ ఎనర్జీ అధికారులతో మాట్లాడి మత్స్యకారులకు సాయం అందించాలని సిఫార్సు చేశారు. దీంతో వేదాంత కెయిర్న్ అధికారులు సిఎస్ఆర్ నిధులు రూ.30 లక్షలు విలువచేసే చేపల వేట వలలను సమకూర్చారు. వలలను శుక్రవారం మంత్రి విశ్వరూప్ మత్స్యకారులకు అందజేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, మత్స్యశాఖ జెడి లాల్ మహమ్మద్, వేదాంత కెయిర్న్ అధికారి సతీష్, సిఎస్ఆర్ మేనేజర్ ఎండి పాషా, ఎఫ్‌డిఒ ఎన్.నాగమణి, వైసిపి నాయకులు జోగి రాజా, పొగాకు శ్రీను,లంకే శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకారులకు వలలు అందజేస్తున్న మంత్రి విశ్వరూప్

దళిత రాష్ట్ర సదస్సు జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

దళిత సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయ విధానాలతో అక్టోబర్ 15వ తేదీ జరగబోయే రాష్ట్ర దళిత సదస్సును జయప్రదం చేయాలని ముమ్మిడివరం మండలం అనాతవరం ఎదురు మూడు పుంత గ్రామంలోదళిత రాష్ట్ర సదస్సు ముఖ్య ఉద్దేశం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్ ముమ్మిడివరం మండల నాయకులు పాము బాలయ్య గ్రామస్తులతో మాట్లాడుతూ దళితులకు ఉన్న హక్కులు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని అన్నారు. రాష్ట్ర దళితసదస్సు కాకినాడలో కల్పనా సెంటర్ సూర్య కళామందిర్ వద్ద జరుగుతుందని దీనికి మేధావులు, కార్మికులు, కర్షకులు, రైతులు, మహిళలు ,యువకులు అందరూ కూడా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఐ.మంగాదేవి, బి.సీత, పులిసి గంటి సత్యనారాయణ, గోడ శ్రీనివాస్, పొలమురి వసంత కుమార్, గంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

పట్టుదలతో ఉన్నత శిఖరాలకు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కృషి, పట్టుదల క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎంపిడిఒ నాతి బుజ్జి అన్నారు. శుక్రవారం పేరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ పై జరిగిన అవగాహన కార్యక్రమంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంపీపీ కుండా అన్నపూర్ణ పాల్గొని మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యత వెలకట్టలేనిదన్నారు. విద్యార్థులందరూ మంచి ప్రవర్తన కలిగి చదువులో రాణించాలని ఆమె అన్నారు. ఎస్ఐ బివై.కిరణ్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థుల ప్రవర్తనవారి భవిష్యత్ పై ప్రభావితం చూపుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ వరప్రసాద్, సిడిపిఒ శారదా దేవి, సర్పంచ్ విజయ భారతీ, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, హెచ్ఎం. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

తహశీల్దార్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రామచంద్రపురం తహశీల్దారు ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లా డారు. ఆయన ఈ నెల 12న రామచం ద్రపురం తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఆయన ఏలూరు లో డిప్యూటీ తహశీల్దార్‌గా సివిల్ సప్లైలో విధులు నిర్వర్తిం చారు. ఆయన ఉద్యోగోన్నతిపై రామ చంద్ర పురం తహశీల్దార్ గా బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ తహశీల్దార్ గా పనిచేసిన పి.తేజేశ్వరరావు మంత్రి వేణుకు అదనపు పర్సనల్ కార్యదర్శిగా బదిలీ అయ్యారు.


ఎం.వెంకటేశ్వరరావు

19న వాహనాల బహిరంగ వేలం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం ఎక్సైజ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఏడు మోటర్ సైకిళ్ల కు బహిరంగ వేలం నిర్వహిస్తామని ఎక్సైజ్ శాఖ సిఐ రామకష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. మద్యం తరలిస్తూ పట్టుబడిన 7 వాహనాలకు వేలం రామచంద్రపురంలో నిర్వహిస్తాన్నారు. వేలంలో పాల్గొనే ఆధార్ కార్డు, రూ.2 వేల డిపాజిట్ చెల్లించాలన్నారు. పాట పూర్తయిన వెంటనే మొత్తం సొమ్ము చెల్లించాలని, మరిన్ని వివరాలకు ఎస్ ఇ బి స్టేషన్ లో సంప్రదించాలి అని తెలిపారు.


కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వేణు తదితరులు

స్వచ్ఛత అందరి బాధ్యత : మంత్రి వేణు

ప్రజాశక్తి-రామచంద్రపురం

స్వచ్ఛత మనందరి బాధ్యత అని దానిని ప్రతి ఒక్కరూ పాటించాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆయన శుక్రవారం రామచంద్రపురం పురపాలక సంఘం పరిధిలో ఏర్పాటుచేసిన స్వచ్ఛత మన బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంఎదురుగా గల మహాత్మా గాంధీ విగ్రహాన్ని మంత్రి స్వయంగా శుభ్రపరిచారు. స్వచ్ఛ రామచంద్రపురం పేరుతో పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్ లను ట్రాలీలను ఆయన స్వచ్ఛత మన బాధ్యత అనే నినాదంతో ముందుకు నడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రంగా ఉండేందుకు అని చర్యలు చేపట్టామన్నారు. పేరుకుపోయిన చెత్తను, సిల్ట్ ను ఎప్పటికప్పుడు తొలగించేందుకు ట్రావెల్ తో సహా డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయటం వల్ల ఉపయోగం ఉంటుందన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, వైసిపి నాయకులు గాదంశెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బిపి చెకింగ్ యంత్రాల అందజేత

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం గోడిలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎఎన్ఎంలకు బిపి చెకింగ్ మెషిన్లను శుక్రవారం అమలాపురం ఎంపి చింతా అనురాధ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు కొనుకు గౌతమి, ఎంపిపి ఇళ్ల శేషారావు, వైస్ ఎంపిపి వడ్డి గంగ, సర్పంచ్‌లు రాపాక విజయలక్ష్మీ , బర్రె సీతారత్నం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మండపేటలో క్రీడాకారులకు సత్కరిస్తున్న దృశ్యం

స్వర్ణ పతక విజేతలకు అభినందలు

ప్రజాశక్తి-మండపేట

దక్షిణాఫ్రికాలో జరిగిన నేషనల్ టెన్నికాయిట్ పోటీల్లో స్వర్ణ పతాకం సాధించిన మండపేట కు చెందిన ఆటగాళ్ల వినయ్,రామారావులను వెలమ నాగవంశీకుల రామాలయం కమిటీ సభ్యులు బొడ్డు రామకృష్ణ, కాళ్ల నాగబాబు తదితరులు ఘనంగా సత్కరించిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్ తరపున ఆడి మన మండపేటకు పేరు ప్రఖ్యాతలు సాధించి ఘనత వినయ్, రామారావకలు దక్కుతుందన్నారు. అలాగే ఆసియా క్రీడల్లో భారతదేశం తరుపున వివిధ క్రీడలలో సుమారు 107 పతకాలు సాధించిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలమ నాగవంశీకుల కమిటీ సభ్యులు బొడ్డు రామకష్ణ, కాళ్ల నాగబాబు, జొన్నపల్లి సూర్యరావు అండ్ సన్స్, శీతిని సూరిబాబు, గోమాడ రామారావు, గోమాడా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న న్యాయవాదుల రిలే దీక్షలు

ప్రజాశక్తి-ఆలమూరు

న్యాయవాదుల డిమాండ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు చేస్తున్న ఆందోళనలో భాగంగా ఆలమూరులో న్యాయవాదుల రిలే దీక్షలు శుక్రవారం రెండో రోజు కొనసాగాయి. న్యాయవాదుల డిమాండ్ సాధనలో భాగంగా మొదటి దశలో కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలియజేయగా రెండో దశలో రిలే దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. ఆలమూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలో శుక్రవారం రెండో రోజు సీనియర్ న్యాయవాదులు సలాది వీర వెంకట సత్యనారాయణ మూర్తి, జె.సత్యనారాయణ, ఏ.అబ్బులు నాయుడు, బి.మహేష్, వి.నరసింహమూర్తి రిలే దీక్షలో పాల్గొన్నారు. రిలే దీక్షలు చేస్తున్న న్యాయవాదులకు పలువురు మద్దతు తెలియజేశారు.

ఘనంగా ముందస్తు దసరా సంబరాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ముందస్తుగా దసరా సంబరాలు నిర్వహించార.

మండపేట మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తుగా దసరా సంబరాలు శుక్రవారం నిర్వహించారు. స్థానిక సంగమేశ్వర కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యాంబ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. తాపేశ్వరంలోని శ్రీ చైతన్య స్కూల్లో ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దసరా సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో రీజనల్ ఇంచార్జ్ నరేష్, వైస్ ప్రిన్సిపల్ రాము తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** స్థానిక శ్రీసిద్ధార్థ స్కూల్ ఆలమూరు నందు ముందస్తుదసరా ఉత్సవాలు డైరెక్టర్ కె.ముల్లారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అనేక సాంస్కతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. మరి ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన మహిషాసుర మర్ధనం నాటక ప్రదర్శన చూపరులందిరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ ఎం.ఆర్.ప్రమోదలాల్, టి.కె.సింధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** ద్రాక్షారామలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ముందస్తు విజయదశమి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు విజయదశమి సందర్భంగా నవరాత్రులలో తొమ్మిది రకాల వేషధారణలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గ్రంధి లీలా వంశీకృష్ణ వివరించారు. రీజనల్ ఇంచార్జ్ నరేష్, ఎఒ గణేష్, డీన్ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.


ఆలమూరులో 'సిద్ధార్థ'విద్యార్థుల వేషధారణలు

వెలిచేరు నుంచి వాడపల్లికి పాదయాత్ర

ప్రజాశక్తి-ఆత్రేయపురం

టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబు పై అక్రమ కేసులు ఎత్తివేయాలని రిమాండ్ నుండి క్షేమంగా విడుదల కావాలని కోరుతూ నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు శుక్రవారం. వెలిచేరు నుండి వాడపల్లి పాదయాత్ర నిర్వహించారు.


మామిడికుదురులో ప్రభుత్వ తీరుపై టిడిపిశ్రేణులనిరసన

చంద్రబాబుకు ఇంటింటా మద్దతు

ప్రజాశక్తి - మామిడికుదురు

గోగన్నమఠంలో టిడిపి అధినేత చంద్రబాబుకు ఇంటింటా సంపూర్ణ మద్దతు లభిస్తోందని ఆపార్టీ నియోజవర్గ పరిశీలకులు చిటికెన రామ్మోహన్‌రావు అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం 350 కుటుంబాలు సందర్శించి బాబుపై అక్రమ కేసులు వివరాలు ప్రజలకు తెలియజేశారు. మామిడికుదురు సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబుకు మెరుగైన వైద్యం అందించాలని జరగరానిది జరిగితే ఆపై జరిగే పరిణామాలుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోగన్నమఠం సర్పంచ్ అల్లు విజయలక్ష్మి సురేష్, సాగి పాపయ్య రాజు, ముదునూరి చినబాబురాజు, లూటుకూర్రు ఎంపీటీసీ నామన వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తి చంద్రబాబుతోనే సాధ్యమని ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నేలటూరు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా నిర్వహించిన మహాశక్తి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** వైసిపి ప్రభుత్వ హయంలో ప్రతిపక్షాలపై కక్ష సాధింపులే తప్ప, ప్రజా పరిపాలన గాలికి వదిలారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి బండారు సత్యానందరావు విమర్శించారు. మూలస్థానంలో "బాబుతో నేను" కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమం లో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యంపై ప్రభుత్వం శ్రద్ధ వహించాలి

అమలాపురం చంద్రబాబు ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని టిడిపి అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయం నుంచి శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. **అయినవిల్లి** చంద్రబాబు ఆరోగ్య విషయంలో సెంట్రల్ జైల్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్లక్ష్యం చేస్తూ ఆయనకు హాని తలపెట్టాలని చూస్తే టిడిపి శ్రేణుల ఆగ్రహం వైసిపి ప్రభుత్వం చవిచూడవలసి వస్తుందని అయినవిల్లి మండల టిడిపి అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాసురావు అన్నారు. ఆయన అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితర్లు పాల్గొన్నారు.

పలుచోట్ల కొనసాగిన వైద్యశిబిరాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో భాగంగా పలుచోట్ల వైద్యశిబిరాలు కొనసాగాయి.


మామిడికుదురు ప్రతి ఇంట ఆరోగ్యవంత సమాజం ఉండాలనే సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. పాశర్లపూడి - 2 సచివాలయంలో సర్పంచ్ సర్పంచ్ కొనుజు ప్రేమజ్యోతి ఆధ్వర్యంలో శుక్రవారం హైస్కూల్ లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ శరణ్య, పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వరరావు, ఇఒపిఆర్‌డి అడబాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కొనుకు నాగరాజు, ఏర్పాట్లు పర్యవేక్షించారు. **ఆలమూరు** జొన్నాడలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో సర్పంచ్ కట్టా శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు ఉత్తమ పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటుచేశారు. ఎంపిడిఒ కె.జాన్ లింకన్, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, ఎపిఎం ఎం.ధనరాజు, వైద్యాధికారులు డాక్టర్ పి.భవాని శంకర్, డాక్టర్ సువర్చల, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ మౌళి, డాక్టర్ శ్రీలక్ష్మి పౌష్టికాహార ప్రదర్శనను పరిశీలించి సంతప్తిని వ్యక్తం చేశారు. అనంతరం వారి పర్యవేక్షణలో సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత రామకష్ణ, బి.శ్రీనివాసరావు, తాడి శ్యాం రెడ్డి, కార్యదర్శి సిహెచ్.వీరమాత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాధాకష్ణ, సూపర్వైజర్లు శివప్రసాద్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **మండపేట** మండలంలోని మారేడుబాకలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం జరిగింది. మున్సిపల్ చైర్మన్ పతివాడ నూక దుర్గారాణి,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబులు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు అధికారులు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** పేరూరు గ్రామం తోట్లపాలెం వద్ద గ్రామ సర్పంచ్ దాసరి అరుణ డేవిడ్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏఎంసి చైర్ పర్సన్ దంగేటి డోలామణి రుద్ర ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ కుడిపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి** అయినవిల్లి లంక గ్రామంలోప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు ప్రారంభించారు. ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన పోషకార స్టాల్‌ను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు ఈ వైద్య శిబిరంలో 605 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కుమ్మరి మాధవి లత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** పులిదిండి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని జెడ్‌పిటిసి సభ్యుడు సాయిబాబా ఆప్కా చైర్మన్ కప్పల శ్రీధర్, తహశీల్దార్ డివిఎన్.అనిల్ కుమార్, ఎంపిపి కొండ అన్నపూర్ణ ప్రారంభించారు 600 మంది పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎఒ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** కేదార్లంక గ్రామ సచివాలయం లో గ్రామ సర్పంచ్ వీధి వెంకటరెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు తనయుడు తోట పథ్వీరాజ్, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ ,తదితరులు పాల్గొని మాట్లాడారు . **ఉప్పలగుప్తం** సిఎం జగన్ ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం లాంటిదని జెడ్పిటిసి గెడ్డం సంపదరావు అన్నారు.ఎన్.కొత్తపల్లిలో సర్పంచ్ కుంచే చిట్టికుమారి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, సొసైటీ అధ్యక్షులు నడింపల్లి వాసురాజు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పాశర్లపూడి లో ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు


జొన్నాడలో పోషకాల ప్రదర్శనను తిలకిస్తున్న పరిశీలన బృందం

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు



మద్యం, సారా ధ్వంసం చేస్తున్న దృశ్యం

రూ.1.31లక్షల మద్యం, సారా ధ్వంసం

ప్రజాశక్తి-ఆలమూరు

పోలీసులు స్వాధీనం చేసుకున్న రూ. లక్ష 30వేల విలువ గల సారా, మద్యం బాటిల్స్ ను స్థానిక ఎస్ఇబి స్టేషన్ ఆవరణలో శుక్రవారం ధ్వంసం చేశారు. అమలాపురం అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాసరావు, ఆలమూరు ఎస్ఇబి ఎస్ఐ పి.రాంబాబుల ఆధ్వర్యంలో ఈ ఏడాది మే, జూన్, జూలై మూడు నెలల కాలంలో పట్టుకున్న వివిధ కేసుల్లో సీజ్ చేసిన సారా, మద్యం బాటిల్స్ ను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 కేసుల్లో రూ.32,400ల విలువ గల 130 లీటర్ల సారా, రూ.99వేల విలువ గల ఏపీకి చెందిన డిపిఎల్ రెండు కేసుల్లో 22 సీసాలు, ఎన్డిపిఎల్ 26 కేసుల్లో 172 లీటర్లు (328 బాటిల్స్)ను ఆలమూరు విఆర్ఒలు ప్రసాద్, వెంకట్ ల సమక్షంలో ధ్వంసం చేసినట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబి అధికారులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

భార్యతో గొడవపడి పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో మృతి చెందాడు. పోలీసు వివరాలు ప్రకారం.. మండలంలోని వెలిచేరు గ్రామానికి చెందిన పసుపులేటి దుర్గాప్రసాద్(28) గురువారం భార్యతో గొడవపడి పురుగుల మందు తాగాడు. వెంటనే అతనిని 108 వాహనంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు దీనిపై తండ్రి నరసయ్య ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు.



అర్జీలు స్వీకరిస్తున్న జెసి, ఆర్‌డిఒ

'జగనన్నకు చెబుదాం'లో 53 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి -ఐ.పోలవరం

జగనన్నకు చెబుదాం కార్యక్రమం శుక్రవారం ఐ.పోలవరం మండల కేంద్రంలో నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపుర్ అజయ్ కుమార్, అమలాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత రాయుడు 53 అర్జీలు స్వీకరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం మొదటి అంతస్తులో నిర్వహించటం వల్ల వికలాంగులు, వద్ధులు మెట్లు ఎక్కలేకపోవటంతో తమ గోడును జిల్లా అధికారులకు వినిపించుకొనుటకు అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలోడ్వామా పీడీ ఎస్ మధుసూదన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు ఎంపిడిఒ డి. రాంబాబు, తహశీల్దార్ ఝాన్సీ లక్ష్మి కుమారి, ఇఒపిఆర్‌డి స్పర్జన, మండలంలో వివిధ గ్రామాల సచివాలయం సిబ్బంది,రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.



సీనియర్ సిటిజన్ వీర్రాజును సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా లక్ష్మణమూర్తి జయంతి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగరలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు తోరాటి లక్ష్మణ మూర్తి 97వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తోరాటి లక్ష్మణ మూర్తి విజ్ఞాన కేంద్రం వద్ద పలువురు స్మారక స్థూపానికి నివాళులర్పించారు .అనంతరం గాంధీ సెంటర్లోని లక్ష్మణమూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడి ప్రాణాలు అర్పించిన లక్ష్మణమూర్తి అందరికీ ఆదర్శనీయమన్నారు. అనంతరం కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ సిపిఎం నాయకులు జిత్తుక చిన్న వీర్రాజును సన్మానించారు. కార్యక్రమంలో అంగర, పడమర ఖండ్రిక గ్రామాల సర్పంచులు వాసా కోటేశ్వరరావు, తిరునాతి వెంకటేశ్వరరావు , ఉప సర్పంచ్ యర్ర వీరన్న బాబు, జిత్తుక మల్లికార్జునుడు, ముత్తా అబ్బు, పెద్దింశెట్టి వీరబాబు, పెద్దింశెట్టి రాంబాబు, యానాల సీతారామయ్య, సంకాబత్తుల స్వామి కాపు, అబ్బాస్, భవన నిర్మా ణకార్మికుల యూనియన్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే జైలు శిక్ష

ప్రజాశక్తి-అయినవిల్లి

మైనర్లకు వాహనాలు ఇస్తే వారితోపాటు వాహనాల యజమానులకు జైలు శిక్ష తప్పదని అయినవిల్లి ఎస్ఐ నాగేశ్వరరావు హెచ్చరించారు. శుక్రవారం ముక్తేశ్వరం సెంటర్లో మైనర్ డ్రైవింగ్ పై ఆయన స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండకుండా వాహనాలు నడిపే మైనర్లకు శారీరక, మానసిక సా మర్థ్యం తక్కువగా ఉంటుందన్నారు. ప్రమాదాల బారిన పడే అవకాశం ఎక్కువన్నారు. వారితో పాటు ప్రమాదాలు జరిగినప్పుడు ఎదుటి వారి కుటుంబాలకు కూడా తీ వ్రంగా నష్టం వాటిల్లుతుందన్నారు. చట్ట ప్రకారం మైనర్లకు వాహనాలు ఇచ్చే వారిపై కూడా కేసులు తప్పవన్నారు.

మహిళ అవయవాల దానం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బ్రెయిన్ డెడ్ అయిన మహిళ అవయవాలను దానం చేసేందుకు ఆమె కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. కరణం గారి సెంటర్ ప్రాంతానికి చెందిన రాజారపు నాగమణి (68) ఈ నెల 7న అధికంగా బిపి రావడంతో ట్రస్ట్ ఆస్పత్రిలో ఆమె కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం చేర్పించారు. ఈ క్రమంలో ఆమెకు బ్రెయిన్ డెడ్ అయినట్లు డాక్టర్లు నిర్ధారించారు. దీంతో ఆమె కుమారులు రాజారపు కృష్ణ, మహేష్, నారాయణమూర్తి భర్త చిట్టిబాబు అనుమతితో నాగమణి అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఆమె అవయవ దానాన్ని సేఫ్ హాస్పటల్ అధినేత డాక్టర్ ఆనంద్ ప్రోత్సాహంతో నిర్వహించారు. బ్రెయిన్ డెడ్‌తో మరణించిన నాగమణి రెండు కిడ్నీలు దానం చేయగా ఒకటి ట్రస్ట్ హాస్పిటల్ మరోటి వైజాగ్‌కు తరలించారు. కళ్లను బాదం బాలకష్ణ ఐ బ్యాంకు దానం చేశారు. అవయవాలతో వారు ఆలోచనతో తాము ఈ కార్యక్రమాన్ని చేసినట్లు భర్త, కుమారులు తెలిపారు.

'షిలోహు' సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి



ట్రై సైకిల్స్ పంపిణీ చేస్తున్న సభ్యులు

షిలోహు చర్చి మినిస్ట్రీస్ చేస్తున్న సేవలు ఎనలేనివని టి.ఆదిలక్ష్మి అన్నారు. మూలపేటలోని చర్చ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించారు. రోగులకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టి.ఆదిలక్ష్మి ఐసిడిఎస్‌య పీడీ కె.ప్రవీణ, చైల్డ్ ప్రాజెక్టు అధికారి సిహెచ్.వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ షిలోహు చర్చి మినిస్ట్రీస్ చేస్తున్న సేవలు పలువురికి ఆదర్శప్రాయమన్నారు. రూ.7 లక్షల చెక్కును పేద విద్యార్థులకు, అందజేశారు. చర్చి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వికలాంగులకు 6 ట్రైసైకిళ్లు, 12 మంది వితంతువులకు కుట్టు మిషన్లు, మూడు కుటుంబాలకు 3 సైకిళ్లు పంపిణీ చేశారు. షిలోహు చర్చి మినిస్ట్రీస్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకొని సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూలపేట సర్పంచ్ కంబాల మౌనిక లక్ష్మణ్, షిలోహు చర్చి మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ డాక్టర్ గీసాల శ్రీనివాస్, పౌల్ కృప, గీసాల సత్యనందం, నయోమి తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఏదైనా ప్రణాళిక అవసరం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్



సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం రామకృష్ణ

పాఠశాల స్థాయిలో నిర్వహించే పరీక్ష ఏదైనా, నాలుగు ఫార్మటివ్ పరీక్షలు, సమ్మటివ్ పరీక్షలను కూడా ప్రణాళిక ప్రకారం తయారు కావడం ద్వారా పబ్లిక్ పరీక్షలపై పట్టు సాధ్యమవుతుందని బచ్చు ఫౌండేషన్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ సమావేశంలో ఎఫ్ఎ 2 పరీక్షలలో పిల్లల ప్రగతిని సబ్జెక్ట్ వారీగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ చందలాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రభుత్వ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి రోజూ క్రమం తప్పకుండా స్కూల్‌కు పంపాలని కోరారు. అనంతరం మెరిట్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉపాధ్యాయులు వి.రాజు, జి.గోవిందు, కె.అరుణ, కెవివి.సత్య నారాయణ, ఎఎల్‌వి.కుమారి, మెంబర్లు ఎస్.ఆదినారాయణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు ముహూర్తం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పెదబ్రహ్మదేవం శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 25వ తేదీ వరకు జరిగే శరన్నవరాత్రి ఉత్సవాలకు శుక్రవారం రాట ముహూర్తం చేశారు. ఈ సందర్భంగా సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్ మాట్లాడుతూ శరన్నవరాత్రి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమితి మాజీ అధ్యక్షుడు తోటకూర వీర వెంకట సత్యనారాయణ, మాజీ కార్యదర్శి నువ్వుల బాబ్జి, సమితి ఉపాధ్యక్షుడు నువ్వుల వెంకట్రాజు, సభ్యులు తాడాల దొరబాబు, మండవిల్లి శ్రీనివాస్, నువ్వుల బాబీ, బాపనయ్య, తోటకూర రాంబాబు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

ఏడిద గ్రామంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం నిర్మిస్తున్న దీన్ దయాల్ అవార్డు, 15వ ఆర్థిక సంఘం, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.59.3 లక్షలతో నిర్మిస్తున్న ఫ్రంట్ ఆఫీస్, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, పాలకవర్గంతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బూరిగ మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్థం గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కషి చేస్తున్నామన్నారు. త్వరితగతిన భవనాల నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ మెంబర్లు చిలుకూరి బుజ్జి, కె.కాశీకష్ణ, వి.అర్జున్, పంచాయతీ కార్యదర్శి వీర్రాజు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ ప్రారంభం

ప్రజాశక్తి -ఐ.పోలవరం



ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ సతీష్‌కుమార్

కేశనకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో కేశనకుర్రు పాలెం జిల్లా జెడ్ పి ఉన్నత పాఠశాల ప్రదేశంలో ఏర్పాటు చెసిన జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా వైద్య శిబిరాన్ని శుక్రవారం ముమ్మిడి వరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ప్రారంభించారు. ముందుగా అక్కపువాని చెరువు గ్రామంలో సిఎస్ఆర్, ఒఎన్‌జిసి వారి నిధులతో రూ.30లక్షలతో నిర్మించిన మంచినీటి వాటర్ ట్యాంక్ ను ఆయన ప్రారంభించినారు. కార్యక్రమంలో వైసి పి మండల అధ్యక్షులు పిన్నమరాజు వెంకట పతిరాజు, ఎం పి పి మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్ పి టి సి సభ్యులు ముదునూరి సతీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - అంబాజీపేట

పుల్లేటికుర్రు హైస్కూల్లో 7వ తరగతి విద్యార్థిని చీకురుమెల్లి హర్షవర్ధని ఈ నెల 10న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నిర్వహించిన 3 వేల మీటర్ల పరుగు పోటీలలో ద్వితీయ స్థానం సాధించింది. విద్యార్థిని కడపలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలు ఎంపికైనట్లు హెచ్ఎం కె.సూర్య కనకదుర్గ, పిఇటి అందే సూర్య నారాయణ శుక్రవారం తెలిపారు. హర్షవర్ధనికి తెలుగు ఉపాధ్యాయుడు ఎ.బల రామకృష్ణ స్పోర్ట్స్‌షూ బహూకరించారు. పలువురు విద్యార్థినిని అభినందించారు.

ఈ -పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రైతులందరూ ఈ -పంట నమోదు చేసుకోవాలని అమలాపురం ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం అమలాపురం మండల పరిషత్ కార్యాలయం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సలాధి శ్రీనివాస చక్రవర్తి అధ్యక్షతన మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కె. ధర్మ ప్రసాద్ మాట్లాడుతూ ఇ- పంట నమోదు ఈరోజే పూర్తి చేసుకోవాలని, ప్రతి రైతు ఇ-క్రాప్ ఇకెవైసి చేయించుకోవాలని తెలిపారు. ఈనెల 15 నుంచి 19 వరకు ఈ - పంట నమోదు చేసిన జాబితా గ్రామ వ్యవసాయ సహాయకులు రైతు భరోసా కేంద్రం నందు గ్రామ సభలు నిర్వహించి చదివి వినిపిస్తారన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.పల్లవి, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సెక్రటరీపై ఫిర్యాదు

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికునిపై పంచాయతీ సెక్రటరీ రామన్ దౌర్జన్యానికి పాల్పడి దుర్భాషలాడారని స్థానిక పోలీస్ స్టేషన్లో లంక రమేష్ తోటి కార్మికులతో శుక్రవారం ఫిర్యాదు చేశారు. పంచాయతీలో పర్మిట్, కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులుగా ఉద్యోగాలు చేస్తున్న వారిపై ఒక అధికారిగా వ్యవహరించకుండా వారిని ఎప్పటికప్పుడు ఇబ్బందులు పెడుతున్నారని, వేతనాలు చెల్లించడంలో ఎప్పుడు ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. విధులు నిర్వహించేందుకు లంక రమేష్ వెళ్లేసరికి కొద్ది సమయం ఆలస్యమైనప్పటికీ రమేష్ పై ఇఒ ప్రవర్తన తోటి కార్మికులకు కూడా మనస్థాపం చెందిన విధముగా మాట్లాడారని అన్నారు

విధులకు ఆలస్యంగా వెళ్లానని

విధులకు ఆలస్యంగా వెళ్లడంతో గ్రామపంచాయతీ సెక్రటరీ తనను దళిత కార్మికుడని చిన్న చూపుతో దుర్భాషలాడారనిలంక రమేష్ అన్నారు. మాకు ఇవ్వవలసిన జీతాలు కూడా సరిగా ఇవ్వటం లేదని ఇచ్చే జీతాల్లో కోతలు కోసి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి -కరప

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కరప నక్కా సూర్యనారాయణమూర్తి హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం యు.లీలా మనోహర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా క్రీడామైదానం కాకినాడలో నిర్వహించిన ఎంపిక పోటీలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అండర్-14 విభాగంలో జి.సత్య ప్రణీత్ కబడ్డీకి, పి.వైష్ణవి, పి.నీరజ్ కుమార్ ఫుట్‌బాల్‌కు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం తెలపారు. ఈ విద్యార్థులు నవంబరులో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు. విద్యార్థులకు తర్ఫీదునిచ్చిన పీడీ కె.శ్రీనివాసరావు, కృష్ణ, చంద్రశేఖర్‌ను జెడ్‌పిటిసి సభ్యులు యాళ్ల సుబ్బారావు, ఎంపిపి శ్రీలక్ష్మి సత్తిబాబు, గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, ఎంఇఒ కె.బుల్లి కష్ణవేణి. ఎస్ఎంసి చైర్మన్ శ్రీపాదం రమాదేవి, స్టాఫ్ సెక్రటరీ ఎం.రమేష్, ఉపాధ్యాయ బందం అభినందించారు.

గుడ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని హార్వెస్ట్ కాన్సెప్ట్ స్కూల్లో శుక్రవారం విద్యార్థినిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినిలకు వాటిపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్కూల్ కరెస్పాండెంట్లు సత్య మోహన్ రెడ్డి, సత్యానంద రెడ్డి తెలిపారు. విద్యార్థులు తోటి విద్యార్థినిలతో ఎలా మెలగాలి అనే దానిపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనిల్ రవీంద్ర పాల్గొన్నారు.

ఎస్‌పి కాలనీలలో డ్రైనేజీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి -కరప

కరప ఎస్‌పి కాలనీలలో మురుగునీరు పోయేందుకు యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ పనులను చేపట్టాలని ఎంఎల్ఎ కురసాల కన్నబాబు ఆదేశాల మేరకు శుక్రవారం డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ పనులను పరిశీలించేందుకు వైస్ ఎంపిపి పాట్నీడి భీమేశ్వరరావు, గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి కుమార్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర కుమార్, కేశవరావు, సుధీర్, పనులను పరిశీలించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ స్కూల్ నక్కా వారి పేటలో ప్రభుత్వం స్కూళ్లకు అందించిన వంట పాత్రలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాదే వీర రాఘవులు, హెచ్ఎం వీణాధరి, నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

మహిళలను అవమానించడం దారుణం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్



సమావేశంలో మాట్లాడుతున్న రామస్వామి

మహిళల పట్ల అవహేళనగా మాట్లాడడం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌కు ఎంత మాత్రం తగదని జనసేన పార్టీ పెద్దాపురం ఇన్‌ఛార్జి తుమ్మల రామస్వామి విమర్శించారు. గురువారం రాత్రి సామర్లకోటలోని గణపతి నగరంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సామర్లకోటలో జరిగిన సభలో ముఖ్యమంత్రి జగన్ చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. జిల్లా యంత్రాంగం అంత ఉపయోగించుకుని జన సమీకరణ చేసి అభివధి గురించి ఏమాత్రం తెలపకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు పిట్టా జానకీ రామరావు, సరోజ వాసు, మంచెం సాయి, సుంకర కృష్ణ వేణి, పెంకే వెంకటలక్ష్మి, చంద్రముఖి, బిక్కిన రాజశేఖర్, గౌతమ్, మలిరెడ్డి బుచ్చిరాజు, తోట సాయి, పాల్గొన్నారు.

'ఎన్ఎంఎంఎస్'లో విద్యార్థులు ప్రతిభ కనబరచాలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న సర్పంచ్ తదితరులు

టెన్త్, 8వ తరగతి విద్యార్థులు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులు సాధించాలని సాకుర్రు గ్రామ సర్పంచ్ గుత్తుల చిరంజీవరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం పి.బాబురావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సర్పంచ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులంతా ఉపాధ్యాయులు ఇస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకొని, 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సంపాదించి ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించాలని, 8వ తరగతి విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ టెస్ట్ లో మంచి ర్యాంకు సాధించి కేంద్రం 4 సంవత్సరాలు పాటు అందజేసే రూ.12 వేలు ఉపకార వేతనం పొందడానికి కషి చేయాలన్నారు. మరో ముఖ్యఅతిథి మాజీ సర్పంచ్ ములపర్తి సత్య నారాయణ ప్రసంగించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు ఉప్పే సత్యనారాయణమూర్తి సమకూర్చిన ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ ను 7గురు టెన్త్ విద్యార్థులకు, పాఠశాలకు 8 ఫ్యాన్లను అందజేశారు. ఉపాధ్యాయుడు సరిదే సత్య పళ్ళాం రాజు 6గురు 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్‌ను ముఖ్య అతిథులు అందజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో ఉపాధి హామీ గ్రామసభ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం



తాతపూడిలో మాట్లాడుతున్న జెఇ సుబ్రహ్మణ్యం

తాతపూడి, వెదురుమూడి గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద శుక్రవారం ఉపాధి హామీ చట్టం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్‌లు గూటం శ్రావణి, సత్యనారాయణ, చోడే రామ తులసి, వెంకటేశ్వరరావు, అధ్యక్షతన జరిగిన ఉపాధి గ్రామ సభల్లో ఎన్ఆర్ఇజిఎస్ జెఇ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామంలో చేపట్టవలసిన ఉపాధి పనుల ప్రణాళిక నివేదికను గ్రామసభలో వివరించారు. సమావేశంలో ఎంపిటిసి సభ్యులు జిత్తుక వెంకటలక్ష్మి, గూటం సత్యనారాయణ, మాతా నాగేశ్వరరావు, చోడే సూరిబాబు, వెంకటేశ్వరరావు, కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-ఆలమూరు

బాల బాలికలు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎస్ఐ ఎల్.శ్రీనివాస్ నాయక్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, వైసిపి నేత, పిఠాపురం నియోజకవర్గ పరిశీలకులు చల్లా ప్రభాకర్రావు అన్నారు. ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కాకినాడలో జరిగిన వివిధ క్రీడల్లో చెముడు లంక ఎస్టిఎస్ఎన్ఎం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇందులో 9వ తరగతి విద్యార్థి సూరంపూడి వీర వెంకట సత్య సాయి కుమార్ 5000 మీటర్ల రేస్ వాక్కు నందు ద్వితీయ స్థానంతో విజేతగా నిలిచి, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యాడు. శుక్రవారం ఈ విద్యార్థికి హెచ్ఎం బి.శివరాం కుమార్, పిడి డి.సత్తిబాబు, ఆధ్వర్యంలో సత్కారం నిర్వహించారు. ఈ హైస్కూల్ నుంచి జిల్లా స్థాయిలో వివిధ క్రీడల్లో విజేతలు త్వరలో రాష్ట్రస్థాయిలో బాపట్ల నందు జరిగే క్రీడల్లో పాల్గొంటారని పిడి సత్తిబాబు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

పలు శాఖల్లో పోస్టుల భర్తీకి 22న రాత పరీక్ష

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ఆర్థిక గణాంకశాఖలో ఫీల్డ్ సూపర్వైజర్, రవాణాశాఖలో ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి ఈ నెల 22న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు అండర్ సెక్రటరీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఫీల్డ్ సూపర్వైజర్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4.30 గంటల వరకు ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ పరీక్ష జరుగుతాయన్నారు.

రీజెన్సీలో స్థానికులకు ఉపాధి కల్పించాలి

ప్రజాశక్తి - యానాం

యానాంలో మూతబడిన రీజెన్సీ సిరామిక్స్ పరిశ్రమ మళ్లీ పున్ణప్రారంభమవుతున్న నేపథ్యంలో 50 శాతం ఉద్యోగ అవకాశాలు స్థానికులకు కల్పించాలని స్థానిక బిజెపి నాయకులు కాదా పవన్ ప్రసాద్, పెసల వెంకటేష్, హరిప్రసాద్ కోరారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రీజెన్సీ ఫ్యాక్టరీ ద్వారా వేలాదిమందికి ఉపాధి ఉండేదని, చాలా కుటుంబాలు ఆ పరిశ్రమపై ఆధారపడి ఉండేవని అన్నారు. ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కృషితో మూసివేసిన ఫ్యాక్టరీని తెరవడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఫ్యాక్టరీ తెరవడంతో యానాంకు పూర్వ వైభవం వస్తుందన్నారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని ఈ సందర్భంగా యాజమాన్యాన్ని, స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి అశోక్‌ను కోరుతున్నట్లు వివరించారు.

శ్రీవేద స్కూల్లో ఘనంగా విజయదశమి వేడుకలు

ప్రజాశక్తి - యానాం

యానాం పలు ప్రైవేటు పాఠశాలో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక గోపాల్ నగర్ శ్రీవేద పబ్లిక్ స్కూల్లో చైర్మన్ గుత్తుల గోవింద జయ రామారావు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బందం దశమి యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం వేడుకల్లో భారతీయ సంస్కృతీ సాంప్రదాయ దుస్తులు ధరించి తెలుగుదనం ఉట్టిపడేలా కనుల పండుగలా జరిగింది. ఈ వేడుకల్లో పది తలల రావణాసురుని బొమ్మ తయారు చేసి దహనం చేశారు. అనంతరం కోలాటాలు, గ్రూపు డాన్స్‌లతో పాటు భక్తి గీతాలు ఆలపించి కొంతసేపు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అర్జున్, నీతూ హరి, ప్రధాన ఉపాధ్యాయురాలు నిరుపమ, పిఇటి శ్రీనివాస్ పాల్గొన్నారు.